ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 07.10.2023 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పేదలు, మధ్య తరగతి వారికి ఇళ్ల నిర్మాణం కోసం చౌక ధరల్లో పరపతి అందిస్తామని స్వాతంత్ర దినోత్సవం నాడు చేసిన ప్రకటన అమలుపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమీక్షా సమావేశం నిర్వహించారు.
2. ఈరోజు న్యూఢిల్లీలో జీఎస్టీ కౌన్సిల్ 52వ సమావేశంలో మొలాసిస్ పై జీఎస్టిని 20 నుంచి 5 శాతం తగ్గించినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.
3. సిక్కింలో తీస్తా నది పరివాహక ప్రాంతంలో వచ్చిన వరదల వల్ల ఇప్పటి వరకు 9 మంది సైనిక సిబ్బందితో సహా 30 మంది మరణించారని, 81 మంది గల్లంతయ్యారని సిక్కిం విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది.
4. ఆసియా క్రీడల్లో భారత్ ఇంత వరకు 28 బంగారు పతకాలతో సహా 105 పతకాలు గెలుచుకుంది.

**PM MEETING:**

స్వాతంత్ర దినోత్సవం నాడు ఎర్రకోట బురుజుపై నుంచి తాను చేసిన ప్రకటనలను సమీక్షించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు ఒక ముఖ్యమైన సమావేశం నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవ ప్రసంగంలో నరేంద్ర మోడీ పేదలకు, మధ్య తరగతి వారికి ఇళ్ల నిర్మాణం కోసం చౌక ధరల్లో పరపతి అందించేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించి ఈ ప్రకటన అమలుకి అవసరమైన చర్యలను ఆయన సమీక్షించారు. ఇళ్లకు సౌర

శక్తి సౌకర్యం కల్పిస్తామని చెప్పిన వాగ్దాన విషయంలో కూడా ప్రధానమంత్రి ఈరోజు ఏర్పాట్లను సమీక్షించారు.

NSD

**EVE GST COUNCIL MEETING**

ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ జీఎస్టీ కౌన్సిల్ 52వ సమావేశం ఈరోజు న్యూఢిల్లీలో జరిగింది. ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరీ, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ఆర్థిక మంత్రులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశానంతరం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మీడియాతో మాట్లాడుతు.. జీఎస్టి అప్పిలేట్ ట్రిబ్యునల్, మొలాసిస్, చిరుధాన్యాలపై జీఎస్టికి సంబంధించి పలు నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. మొలాసిస్ పై జీఎస్టిని 28 నుంచి 5 శాతానికి తగ్గించినట్లు తెలిపారు. 70 శాతం చిరుధాన్యాల ప్యాకెట్లపై ఎలాంటి జీఎస్టి విధించకూడదని, ఒకవేళ వాటిని చిరుధాన్యాలను బ్రాండ్ పేరుతో అమ్మినట్లు అయితే 5 శాతం విధిస్తామని తెలిపారు. ఇక జీఎస్టి అప్పిలేట్ ట్రిబ్యునల్ సవరణల గురించి చెబుతూ... ట్రిబ్యునల్ అధ్యక్షులుగా నియమితులయ్యే వారికి ఇప్పుడున్న 67 ఏళ్ల వయో పరిమితిని 70 ఏళ్లకు పెంచుతున్నట్లు తెలిపారు. ఎక్స్ ట్రా న్యూట్రల్ అల్కహాల్ పై రాష్ట్రాలు పన్ను విధించుకోవడానికి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.

**NSD**

**SWAMINATHAN:**

హరిత విప్లవం వచ్చిన తర్వాత అయిదు దశాబ్దాలకు ఈనాడు భారత వ్యవసాయం సాధించిన ప్రగతికి పునాది, డాక్టర్ స్వామినాథన్ కృషిలోనే ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త అయిన ప్రొఫెసర్ ఎంఎస్ స్వామినాథన్ చేసిన కృషిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు గుర్తు చేసుకున్నారు. వ్యవసాయ రంగంలో ఆయన చేసిన

కృషి కారణంగా ఆహారం కొరత ఉన్న దేశం నుంచి స్వావలంబన స్వయం సమృద్ధి సాధించిన దేశంగా భారత్ ఆవిర్భవించిందని ఆయన చెప్పారు నరేంద్ర మోడీ డాట్ ఇన్ బ్లాగ్ లో రాసిన ఒక వ్యాసంలో ప్రధానమంత్రి, మన దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గా ఒక మహనీయుడైన వ్యక్తిని మనం కోల్పోయామని పేర్కొన్నారు.

NSD

**ISRAEL-HAMAS**

ఇజ్రాయెల్ పై హమాస్ చేసిన దాడిలో మృతుల సంఖ్య 40 కి పెరిగింది. 7 వందల మందికి పైగా గాయపడ్డారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఉహించని విధంగా హమాస్ మధ్య, ఇజ్రాయెల్, దక్షిణ ఇజ్రాయెల్ పై భారీ సంఖ్యలో రాకెట్లతో దాడి చేసింది. ఈ దాడిలో ఉగ్రవాదులు ఇజ్రాయెల్ భూభాగంలో చొరబడి ఇజ్రాయెల్ సైనికులను బందీలుగా చేసుకున్నారని హమాస్ తెలిపింది. కాగా ఇజ్రాయెల్ గాజా పై ఆపరేషన్ ఐరన్ స్వోర్డ్స్ పేరుతో వైమానిక దాడులను ప్రారంభించిందని ఇజ్రాయెల్ సైనిక విభాగం తెలిపింది. పాలస్తీనాలోని గాజా భూభాగంలో ఉన్న పాలస్తీన ఉగ్రవాద సంస్థ హమాస్ ను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ యుద్ధ విమానాలతో దాడులు జరుపుతోంది. తమ దేశం యుద్ధం చేస్తోందని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజిమిన్ నెతన్యాహు ప్రకటించారు.

NSD

**PM ISRAEL ATTACKS**

ఇజ్రాయెల్ లో ఉగ్రవాద దాడులు జరిగాయన్న వార్తలపై తీవ్రంగా కలత చెందినట్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. ఈ దాడిలో బాధితులైన అమాయక ప్రజలు, కుటుంబాలకు ధైర్యం కలగాలని భారత్ ప్రార్థిస్తుందని సామాజిక మాధ్యమం ద్వారా పేర్కొన్నారు. ఇలాంటి క్లిష్ట తరుణంలో భారత్ ఇజ్రాయెల్ కు అండగా నిలుస్తుందని తెలిపారు.

**NSD**

**JITENDRA SINGH CAHOTECH**

2050 నాటికి భారత్ వైద్య పరిజ్ఞానాలు, పరికరాల మార్కెట్లో 50 బిలియన్ అమెరికా డాలర్లను చేరుకుంటుందని కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో కన్సార్టియమ్ ఆఫ్ అక్రిడేటెడ్ హెల్త్ కేర్ ఆర్గనైజేషన్స్ నిర్వహించిన వార్షిక అంతర్జాతీయ ఆరోగ్య రక్షక పరిజ్ఞాన సదస్సు 8వ కహోటెక్ ను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతు... హెల్త్ కేర్ మ్యానిఫాక్చరింగ్ రంగంలో అగ్రశ్రేణిలో ఉన్న 5 దేశాల్లో భారత్ ఒకటిగా నిలిచిందని, తక్కువ ఖర్చుతో అత్యాధునిక వైద్య పరికరాలను భారత్ మాత్రమే ఉత్పత్తి చేస్తుందని తెలిపారు. రానున్న 25 ఏళ్లలో ప్రపంచ మార్కెట్ లో భారత్ వాటా ప్రస్తుతం ఉన్న 1.5 శాత నుంచి 10 లేదా 12 శాతానికి వృద్ధి చెందుతుందని తెలిపారు.

**NSD**

**REV. EVE. SIKKIM-FLOOD**

సిక్కింలో తీస్తా నది పరివాహక ప్రాంతంలో వచ్చిన వరదల వల్ల ఇప్పటి వరకు 9 మంది సైనిక సిబ్బందితో సహా 30 మంది మరణించారని, 81 మంది గల్లంతయ్యారని సిక్కిం విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. అక్టోబర్ 4వ తేదిన లోనక్ సరస్సులోకి హిమనదం జారిపడడంతో వరదలు సంభవించాయి. 1,320 ఇళ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని, 2,563 మంది ప్రజలను సురక్షితంగా కాపాడామని, 26 మందికి గాయాలయ్యాయి. ప్రజల సహాయార్థం 30 సహాయక కేంద్రాలు ఏర్పాటు చేసి 7,025 మందికి ఆవాసం కల్పించినట్లు తెలిపింది. వరదల వల్ల 13 వంతెనలు కొట్టుకుపోయాయి.

**NSD**

**RAJNATH- SIKKIM**

సిక్కింలో హిమనదాలతో వరదల వల్ల ప్రాణాలు కోల్పోయిన 9 మంది ఆర్మీ సైనిక సిబ్బందికి

రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ నివాళులు అర్పించారు. గల్లంతైన 23 మంది సైనికుల్లో ఒకరిని కాపాడామని, మరో 8 మంది మృతదేహాలను వెలికి తీశామని చెప్పారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా చేసిన సేవలు ఎల్లప్పటికి గుర్తుండిపోతాయని ఒక ట్వీట్ లో పేర్కొన్నారు. గల్లంతైన మరో 14 మంది సైనికుల కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, అలాగే గల్లంతైన పౌరులను కూడా కాపాడే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని రాజ్ నాథ్ సింగ్ తెలిపారు.**NSD**

**<u>REV.ASIAN GAMES</u>:**

ఆసియా క్రీడల్లో భారత్ ఇంతవరకు 28 బంగారు పతకాలతో సహా 105 పతకాలు గెలుచుకుంది. అంతర్జాతీయ క్రీడా పోటీల్లో భారత్ 100 పతకాల స్థాయి దాటడం ఇది రెండో సారి. వాటిలో 28 బంగారు, 36 వెండి 41 కాంస్య పతకాలు ఉన్నాయి. భారత్ ఆసియా క్రీడాల్లో వంద పతకాల స్థాయిని దాటడం ఇది మొదటి సారి. ప్రధాన క్రీడోత్సవాలైన ఒలంపిక్స్, కామన్ వెల్త్ గేమ్స్, ఆసియా క్రీడల్లో 100 పతకాలు గెలుచుకోడం భారత్ కు ఇది రెండో సారి. బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్ లో భారత జోడి సాత్విక్ సాయి రాజ్ రంకిరెడ్డి, చిరాగ్ షెట్టిలు బంగారు పతకం సాధించడం పట్ల ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభినందించారు. భారత్ జంట ప్రదర్శన పట్ల అభినందిస్తూ గర్వపడేలా చేసినందుకు మోదీ సామాజిక మాధ్యమం ద్వారా అభినందనలు తెలిపారు.

NSD

**EVE. CRICKET-WORLD CUP**

2023 ప్రపంచ కప్ క్రికెట్ మ్యాచ్ లో భాగంగా ఈరోజు ధర్మశాలలో జరిగిన మ్యాచ్ లో బంగ్లాదేశ్ జట్టు అఫ్ఘనిస్తాన్ జట్టు పై 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన అఫ్ఘనిస్తాన్ 37.2 ఓవర్లలో 156 పరుగులు చేసి ఆలౌట్ అయింది. అత్యధికంగా గుర్బజ్

47 పరుగులు చేశారు. ఛేధనలో బంగ్లాదేశ్ 34.4 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి విజయం సాధించింది. మెహిది హసన్ మీరాజ్, నజ్ముల్ హుస్సేన్ శాంటో లు అర్ధ శతకాలు సాధించారు.

న్యూఢిల్లీలో అరుణ్ జైట్లీ స్టేడియంలో దక్షిణాఫ్రికా, శ్రీలంకల మధ్య జరుగుతున్న మరో మ్యాచ్లో మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా జట్టు 50 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 428 పరుగులు చేసింది. ఈ మ్యాచ్ లో ముగ్గురు ఆటగాళ్లు సెంచరీలు చేశారు. అనంతరం బ్యాటింగ్ కు దిగిన శ్రీలంక జట్టు 3 ఓవర్లలో 1 వికెట్ నష్టానికి 12 పరుగుల వద్ద ఆడుతోంది.

NSD

**ED**:

మాదాపూర్ డ్రగ్స్ కేసులో టాలీవుడ్ నటుడు నవదీప్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ చేసింది. ఈనెల 10న తెలంగాణలోని హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. గత నెల నార్కోటిక్ బ్యూరో అధికారులు బెంగళూరుకు చెందిన ముగ్గురు నైజీరియన్లతో పాటు ఒక దర్శకుడిని అరెస్టు చేసి, పలు రకాల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. విచారణ సందర్భంగా నిందితులతో నవదీప్ సంప్రదింపులు జరిపినట్లు తేలడంతో, ఈడీ నోటీసులు ఇచ్చింది. రామచందర్ అనే వ్యక్తి నుంచి నవదీప్ డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు సూచనప్రాయంగా తెలిసింది.

PN

**PM MEETING:** Prime Minister Narendra Modi today held an important meeting to review announcements made in his Red Fort speech on ndependence Day in Delhi. In his Independence Day speech, Modi had mentioned about ensuring affordable credit for poor and middle class housing. In line with this announcement, he reviewed the preparations to implement this announcement. In his speech, Prime Minister had mentioned about ensuring solar power for households. He also reviewed preparations to execute this scheme.

**PM-SWAMINATHAN:** Prime Minister Narendra Modi today remembered the contributions made by the renowned agricultural scientist Professor MS